దివ్యాంగులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాలి : డిప్యూటీ డిఇఓ కె. మోహన్ రావు

విశాలాంధ్ర-మెంటాడ : దివ్యాంగ పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డిప్యూటీ డి.ఇ.ఓ కె. మోహనరావు కోరారు. బుధవారం మెంటాడలోని స్థానిక ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలను జాలి, దయతో కాకుండా ప్రేమతో ప్రోత్సహించాలని సూచించారు. సాధారణ పిల్లలతో సమానంగా దివ్యాంగులలో కూడా ప్రత్యేక ప్రతిభలు, సామర్థ్యాలు ఉంటాయని తెలిపారు. ఆ ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే వారిలో ఆత్మవిశ్వాసం మరింత పెరిగి జీవితంలో ముందుకు సాగే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. పిల్లలను నిరంతరం పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు. మండల విద్యాధికారి యూ.వీ.ఎస్.శివాజివర్మ భవిత కేంద్రం ద్వారా దివ్యాంగులు విద్యార్థులకు అందిస్తున్న సేవలను వివరించారు. అనంతరం నిర్వహించిన వివిధ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ.వి. రఘురాం, ఏ.పి యునియాన్ నాయకులు కాంతారావు వీఎస్. శ్రీదేవి, ప్రత్యేక ఉపాధ్యాయులు చంద్రరావు, పద్మజ, సన్యాసిరావు, పలువురు తల్లిదండ్రులు, దివ్యాంగులు విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధికి వ్యతిరేకం కాదు రైతులకు న్యాయం జరగాలి : ఎమ్మెల్సీ రఘురాజు

గిరిజన సంక్షేమ శాఖ మంత్రులు స్పందించాలి

విశాలాంధ్ర-శృంగవరపుకోట (రూరల్): బొడ్డవరలో జిందాల్ కంపెనీ నిర్వాసితుల నిరసనలు, నిరాహార దీక్షలు 173వ రోజుకు చేరిన నేపథ్యంలో, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిందాల్ యాజమాన్యం, ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కంపెనీ ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి రైతులను దారుణంగా మోసం చేసిందని ఆయన ఆరోపించారు. జిందాల్ కంపెనీ భూములు తీసుకునే సమయంలో నిర్వాసితులకు ఇచ్చిన హామీలు కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయని ధ్వజమెత్తారు. కంపెనీ కడతామని నమ్మించి భూములు తీసుకుని, ఉద్యోగాలు ఇస్తాం, కాలనీల నిర్మాణం వంటి అనేక ఆర్ఆర్ హామీలను ఇచ్చారు అని, హామీ లు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. గ్రామపంచాయతీ తీర్మానాల్లో, పబ్లిక్ హియరింగ్ లో పొందుపరిచిన హామీలను కూడా అమలు చేయకుండా కంపెనీ రైతులను మోసం చేసిందని, తప్పుదోవలో ఈ తీర్మానాలను కంపెనీ పొందిందని ఆరోపించారు. అనేకసార్లు షేర్లు ఇస్తామని లేఖలు ఇచ్చినా, ఇప్పటివరకు షేర్ బాండ్లు గానీ, సర్టిఫికెట్లు గానీ రైతులకు ఇవ్వలేదని, ఇది నృవ్వ వ్వైన మోసం అని రైతులు, ముఖ్యంగా దళితులు, గిరిజనులు 173 రోజులుగా నిరసనలు చేస్తున్నా, ఇటు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గానీ, అటు గిరిజన శాఖ మంత్రి గానీ పట్టించుకోకపోవడం దురదృష్టకరం అని రఘురాజు విమర్శించారు. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదు అని రైతులకు న్యాయము జరగాలి అని అన్నారు .అభివృద్ధి కోసం భూములు ఇచ్చాం. కానీ, రైతులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కోర్టులో రైతులకు న్యాయం జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తూ, కొందరు వ్యక్తులు కోర్టులో జరిగిన విషయాలను వక్రీకరిస్తున్న తీరు తగదని హెచ్చరించారు. రేపు జరగనున్న డీఆర్సీ (District Review Committee) మీటింగ్‌లో ఈ విషయాలన్నింటినీ ప్రస్తావిస్తానని స్పష్టం చేస్తూ, రైతులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని అన్నారు.

స్క్రబ్ టైఫస్‌పై అప్రమత్తంగా ఉండాలి

ప్రజలెవ్వరూ ఆందోళన చెందవద్దు

కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రభుత్వ పరంగా జిల్లాలో ఎటువంటి స్క్రబ్ టైఫస్ కేసులు నమోదు కానప్పటికి ఇతర జిల్లాలలో నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి సూచించారు. అదేవిధంగా వైద్య అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఓరియాంటియా సుట్సుగామిషి అనే బాక్టీరియా వల్ల ఈ వ్యాధి కలుగుతుందని, పొదలు, పంటచేలు, గడ్డి మైదానాల్లో ఉండే సంక్రమిత చిగర్ మైట్స్ కాట్లు వేయడం ద్వారా వ్యాధి మనుషులకు సంక్రమిస్తుందని కలెక్టర్ తెలిపారు. అయితే ప్రజలందరూ ఆందోళన చెందవద్దని, అనుమానం ఉంటే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకుంటే సులభంగా బయటపడవచ్చు అని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఆకస్మికంగా అధిక జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, అలసట, శరీరంపై దద్దుర్లు కనిపించడం, మరియు కాటు వేసిన చోట నల్లటి పూతలాగా కనిపించే గాయం (ఎస్కార్) కనిపించడం స్క్రబ్ టైఫస్ లక్షణాలని వివరించిన కలెక్టర్, ఇటువంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు.స్క్రబ్ టైఫస్‌కు డాక్సిసైక్లిన్ మందు అత్యంత ప్రభావవంతమైనదని, వైద్యుల సూచన మేరకు చికిత్స తీసుకుంటే రోగం పూర్తిగా నయమవుతుం దన్నారు. గర్భిణీలు, చిన్నపిల్లలలో అజిత్రమైసిన్ వంటి ప్రత్యామ్నాయ మందులు వైద్యుల సలహా మేరకు వాడుకోవాలని సూచించారు. అవసరమైన మందులన్నీ ప్రతి పీహెచ్సీ సిహెచ్, వెల్నెస్ కేంద్రలలో, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా లభ్యమవుతాయని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రస్తుతం ఈ వ్యాధికి వ్యాక్సిన్ అందుబాటులో లేనందున మైట్స్ కాట్లను నివారించడమే ప్రధాన రక్షణ చర్యగా డి ఈ ఈ టి ఉన్న రిపెలెంట్లు వాడటం, పొడవైన దుస్తులు ధరించడం, పెర్మెత్రిన్‌తో దుస్తులను శుభ్రపరచడం, ఇళ్ళు, చెరువు పరిసరాల్లో పొదలు, గడ్డి తగ్గించడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు.అయితే కొన్ని ప్రైవేట్ ఆస్పత్రుల వారు స్వార్థంతో స్వప్రయోజనాల కోసం, స్క్రబ్ టైఫస్ పాజిటివ్ ఉందని భయభ్రాంతులను చేస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఇప్పటికే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి ద్వారా అటువంటి వారికి నోటీసులు జారీ చేయడంతో పాటు అన్ని ప్రైవేట్ వైద్య సంస్థల తో రేపు గురువారం సమావేశం ఏర్పాటుకు ఆదేశించడం జరిగిందని తెలిపారు. ..

విభిన్న ప్రతిభావంతులు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు

విశాలాంధ్ర-బొబ్బిలి: రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాల అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, నియోజకవర్గంలో ఎమ్మెల్యే బేబి నాయన అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అందిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధిపదంలో నడిపిస్తున్నారని ప్రజలు అండగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభా వంతుల (దివ్యాంగుల) దినోత్సవమును మున్సిపల్ కార్యాలయంలో మెప్మా విభాగస్థ టిపిఆర్ఓ జగన్మోహన్రావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ శరత్‌బాబు పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులందరూ విభిన్న ప్రతిభా వంతులనీ వారు మిగిలిన వారి కంటే భిన్నంగా ఆలోచిస్తూ చురుకుగా తమ కార్యకలాపాలను నిర్వర్తించి అన్నిరంగాల్లో రాణిస్తూ ఉంటారని, అలాగే మీరంతా మీకున్న సామర్థ్యం మేరకు ప్రభుత్వం అందించిన అన్ని రకాల సేవలు, పథకాలు అందిపుచ్చు కోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి మాట్లాడుతూ మన బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో మెప్మా ద్వారా 39 విభిన్న ప్రతిభా వంతుల స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి వారికి రూ.1.33 కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజ్ రుణం ఇస్తూ ప్రోత్సాహం అందిస్తున్నట్లు మరియు 862 మంది దివ్యాంగులకు ప్రతి నెల ఒక్కొక్కరికి ఆరు వేల రూపాయలు చొప్పున రూ.51.72 లక్షలు పింఛను మొత్తం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా పీఎం సమృద్ధినిది క్రింద బొత్స ఎర్రయ్యకు , దేవిపల్లి వెంకట దుర్గా ప్రసాద్ కు చెరో 15 వేల రూపాయలు బ్యాంకు రుణం బ్యాంకు ద్వారా ఇవ్వడమైనది. అలాగే రెడ్డి సింహాచలం నారంశెట్టి ఈశ్వరమ్మకు వినికిడి పరికరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.జగన్మోహనరావు, టి పి ఆర్ ఓ వి. వేణుగోపాల రావు , కమ్యూనిటీ ఆర్గనైజర్లు బి .పోలినాయుడు, ఆర్ . రామలక్ష్మి, కె.చిట్టెమ్మ, సిరిపురపు. భాను ప్రకాష్ పాల్గొన్నారు.

బి.ఎ నారాయణ కు ఘంటసాల స్మారక పురస్కారం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఘంటసాల జయంతిని పురస్కరించుకుని ఈనెల 5వ తేదీన ప్రముఖ సంగీత విద్వాంసుడు బి.ఎ .నారాయణకు ఘంటసాల స్మారక పురస్కారం ప్రదానం చేయనున్నామని ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు సముద్రాల గురు ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు .సంగీత కళాతపస్వి ,సామగాన గంధర్వ ,సువర్ణ వాణి వీణ బిరుదాంకితులుగా విజయనగరం ఖ్యాతిని దశదిశల ఇనుమడింప చేసిన బి.ఎ నారాయణ కు ఘంటసాల స్మారక పురస్కారం ప్రదానం చేయనున్నామని తెలిపారు. సీతం కాలేజీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా ఉత్తరాంధ్రకు చెందిన ప్రముఖ గాయనీ గాయకులు ఉమామహేశ్వరి,కూర్మా రావు,సూర్య ప్రకాష్,నీలిమా రాణి, గిరిజా ప్రసన్న తదితరులు తమ పాటలతో అలరిస్తారని పేర్కొన్నారు.

పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టిన సిబ్బంది

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-దత్తిరాజేరు: కంపు కొడుతున్న పెదమానా పురం గ్రామం అనే కథనానికి విశాలాంధ్ర పత్రిక లో ప్రచురతమైన విషయం పాఠకులకు విధితమే దీనిపై అధికారులు స్పందించారు. గ్రామంలో పెరిగిపోతున్న పారిశుధ్యం బుధవారం తొలగించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. డి ఎల్ డి వో కిరణ్ కుమార్, ఇన్చార్జ్ ఎంపీడీవో రవి గ్రామాన్ని పరిశీలించారు . దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. అలాగే స్థానిక యాతి వీధిలో ప్రజలకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ శివాజీ, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, శాఖల అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మారుద్దాం

ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

విశాలాంధ్ర-భోగాపురం : వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి రైతులకు ఉన్న ప్రతి సెంటు భూమ్మీద కూడా ఆదాయం వచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. భోగాపురంలో అన్నదాత సుఖీభవ రైతన్న నీకోసం కార్యక్రమంలో ఆమె పాల్గొని రైతులతో మాట్లాడారు. రైతు కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రైతులు ఉద్యాన పంటలపై ఎక్కువగా దృష్టి సారించాలన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం అవుతున్న నేపథ్యంలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామని ఇప్పటికే చాలామంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో ఈ విషయాలు చర్చించామని తెలిపారు. రానున్న రోజుల్లో మండలంలో ఉన్న ఐదువేల 5600 మంది రైతులతో చర్చ కార్యక్రమం ఏర్పాటు చేయాలని అధికారు లకు సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారం కాకపోతే నేరుగా ఆమెను కలిసి సమస్యలు తెలపాలన్నారు. అనంతరం రైతులతో మాట్లాడి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని దీనికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కూటమి నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీతం లో టాటా ట్రెంట్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ లో ఆరుగురు బిబిఏ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర- విజయనగరం టౌన్: స్థానిక గాజుల రేగ పరిధిలో గలసీతం ఇంజనీరింగ్ కళాశాలలో టాటా ట్రెంట్ లిమిటెడ్ వారి రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ట్రెంట్ లిమిటెడ్ టాటా గ్రూప్ యొక్క రిటైల్ విభాగం. ఈ క్యాంపస్ డ్రైవ్‌లో బిబిఏ విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో మొత్తం ఆరుగురు విద్యార్థులు ప్లేస్‌మెంట్‌లను పొందారు వీరికి సేల్స్ అసోసియేట్స్ రోల్ కి 1.44 ఎల్ పి ఏ తో ఎంపిక చేసుకున్నారు. వీరు 6 నెలలు ఇంటర్న్‌షిప్ చేసిన తరవాత వీరికి ట్రెంట్ లిమిటెడ్ ఎంప్లాయిస్ కింద తీసుకుంటారు.ఈ డ్రైవ్ ను టాటా ట్రెంట్ లిమిటెడ్ (టాటా గ్రూప్) నుండి హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ గా సీతం బిబిఏ పూర్వ విద్యార్థిని శ్రేయ నిర్వహించారు. ట్రెంట్ 1998లో తన కార్యకలాపాలను ప్రారంభించి, లైఫ్‌స్టైల్ చైన్ "వెస్ట్‌సైడ్", "జుడియో", "ఉట్సా"లను నిర్వహిస్తోంది. వెస్ట్‌సైడ్, జుడియో, ఉట్సా ప్రధానంగా ప్రైవేట్ లేబుల్ ఫ్యాషన్ దుస్తుల ఫార్మాట్, ఇది పురుషులు, మహిళలు, పిల్లలకు దుస్తులు, సౌందర్య సాధనాలు, పరిమళ ద్రవ్యాలు, పాదరక్షలు మొదలైన వాటిని అందిస్తుంది. డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి, మేనేజ్‌మెంట్ స్టడీస్ హెచ్ ఓ డి డాక్టర్ వరూధిని, అధ్యాపక సభ్యులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు

మాదక ద్రవ్యాలకు బానిస కావద్దు:ఎస్సై నారాయణరావు

విశాలాంధ్ర-గుర్ల: విద్యార్థులు మాదక ద్రవ్యాలుకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై నారాయణరావు సూచించారు. మండలం లోని వల్లాపురం హైస్కూల్ విద్యార్థులకు మాదక ద్రవ్యాలుకు, ట్రాఫిక్ రూల్స్, పోక్స్ కేసులుపై బుధవారం ఆయన అవగాహన కల్పించారు. బాలికలపై దాడులు చేసిన . అసభ్యకరంగా ప్రవర్తించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. చట్టాలపై అవగాహన చేసుకోవాలని సూచించారు.

వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులకు శ్రీకారం

రైతన్న మీకోసం గ్రామ సభలలో ప్రత్యేక అధికారి

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని దబ్బిరాజు పేట గ్రామ రైతు సేవా కేంద్రంలో బుధవారం నిర్వహించిన రైతన్న మీకోసం గ్రామ సభలో వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులను అవలంబించాల్సిన అవసరాన్ని మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలని, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చని సూచించారు.నీటి వనరులను సద్వినియోగం చేసుకోవడానికి డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులు ఎంతో మేలు చేస్తాయని, ఇవి నీటి వృథాను నిరోధించడంతో పాటు భవిష్యత్తులో నీటి సమస్యలు తలెత్తకుండా చేస్తాయని వివరించారు. అలాగే వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాల్సిన సమయం వచ్చిందని, ఇందులో భాగంగా డ్రోన్‌ల ద్వారా పురుగుమందులు పిచికారీ చేయడం, పంటలకు ఫుడ్ ప్రాసెసింగ్ చేయడం వంటి పద్ధతుల వల్ల పంటలకు అధిక విలువ లభించి రైతులకు బెటర్ రిమ్యునరేషన్ అందుతుందని తెలిపారు. అన్నదాత సుఖీభవ ద్వారా ప్రభుత్వం రైతులకు భరోసా కల్పిస్తోందని, వరి పంటకు మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. గ్రామానికి చెందిన అగ్రికల్చర్ అసిస్టెంట్ మరియు జివిఎఈ అధికారులు వచ్చే ఖరీఫ్-రబీ యాక్షన్ ప్లాన్‌ను రైతులకు వివరించారు. సీఎం లైవ్ స్ట్రీమింగ్‌ను అన్ని రైతు సేవా కేంద్రాలలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏఓ ఎం.స్వాతి, అగ్రికల్చర్ అసిస్టెంట్, వెటర్నరీ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యంతో దివ్యాంగులు ముందుకు సాగాలి

విశాలాంధ్ర-గజపతినగరం : ఆత్మ స్థైర్యంతో దివ్యాంగులు ముందుకు సాగాలని గజపతినగరం కోర్టు న్యాయమూర్తి ఏ. విజయ్ రాజ్ కుమార్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని గజపతినగరంలోని భవిత కేంద్రంలో అవగాహన నిర్వహించారు. ఈ సదస్సులో దివ్యాంగులు తమ హక్కుల సాధన కోసం అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు లెంక రాంబాబు, సాయి శేఖర్, ఎంఈఓలు విమలమ్మ, సాయి చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

రైతన్న- మీకోసం వర్క్ షాప్

విశాలాంధ్ర-జామి: మండలంలోని జామి, మోకాస కొత్త వలస రైతు సేవా కేంద్రాలలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న- మీకోసం వర్క్ షాప్ నిర్వహించింది. అన్ని రైతు సేవాకేంద్రంలో వర్క్ షాప్ లు లైవ్ టెలికాస్ట్ గ్రామ వ్యవసాయ సహాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎం.పూర్ణిమ వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక గురించి చర్చించడం, పంచసూత్రాలు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రి టెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వలా మద్దతు,అన్నదాతపీఎం కిసాన్ పథకం,మొదలుగునవి వివరించారు కార్యక్రమం లో సర్పంచ్ లు చిప్పాడ లక్ష్మి , ఎమ్ పి టీ సి లు చిప్పాడ సూర్యనారాయణ, టీ డి పి మండల పార్టీ అధ్యక్షులు వర్రి రమణ , పోలుపర్తి స్వామినాయుడు, రైతులు పాల్గొవడం జరిగింది.

చదరంగంలో శ్రీనిధి ప్రతిభ

రెండుసార్లు రెండో స్థానంతో విజయం

విశాలాంధ్ర-గరివిడి: చీపురుపల్లి శ్రీనివాస కాలేజీలో జరిగిన చదరంగం టోర్నమెంట్‌లో శ్రీమతి గోదావరి దేవి పాఠశాల విద్యార్థిని ఏ. శ్రీనిధి (6వ తరగతి) తన ప్రతిభను ప్రదర్శించి రెండో బహుమతి సాధించింది. అనంతరం విజయనగరంలో ఇన్స్పైర్ లార్వెన్స్ పాఠశాలలో నిర్వహించిన చదరంగం టోర్నమెంట్‌లో పాల్గొన్న ఆమె మరోసారి తన మెదడు చాతుర్యాన్ని చాటుతూ రెండో బహుమతితో పాటు రూ.12,000 నగదు బహుమతిని అందుకుంది.విద్యార్థిని విజయాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రధాన కార్యదర్శి & హెచ్‌ఎం బలిజేపల్లి రవి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులకు చదువుతోపాటు మేధా సామర్థ్యం పెంపొందించే క్రీడలు కూడా అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. చదరంగం ఆట తెలివి, వ్యూహం, దూరదృష్టిని పెంచే క్రీడ అని, ప్రత్యర్థి ఆలోచనలను ఊహించి ముందస్తు వ్యూహాలు వేసే సామర్థ్యం ఉన్నవారే విజయాన్ని అందుకుంటారని అన్నారు.

"యాదవ కులవృత్తిదారులపై తీవ్ర అన్యాయం" వార్త పై స్పందించిన పశు సంవర్ధకశాఖ

విశాలాంధ్ర-విజయనగరం: విశాలాంధ్ర దినపత్రికలో బుధవారం ప్రచురితమైన "యాదవ కులవృత్తిదారులపై తీవ్ర అన్యాయం" అనే వార్త పై పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. కె. మురళీ కృష్ణ స్పందించారు. ప్రస్తుత సంవత్సరములో గొర్రెలు, మేకలు నట్టల నివారణ కార్యక్రమంలో బాగంగా 8,65,635 జీవాలకు నట్టల నివారణ చేయటం జరిగింది. పశు నష్టపరిహార పరిహార పథకం ద్వారా 270 మంది లబ్ధిదారులకు గాను రూ.78.56లక్షల రూపాయలు నగదును నేరుగా జీవాల పెంపక రైతుల ఖాతాలలో జమచేయటం జరిగిందన్నారు. డిసెంబర్ 2025 వరకు 1465 జీవాలకు పశు భీమా పథకం వర్తింపచేస్తూ 85శాతం రాయితీలో భీమా సదుపాయం కల్పించటం జరిగిందని తెలిపారు. జీవాల పెంపకం చేయు రైతులకు 19.4కోట్ల రూపాయలను డీసీసీబీ బ్యాంకు ద్వారా కిసాన్ క్రెడిట్ కార్డు రుణాలను మంజూరు చేయించటం జరిగిందన్నారు. విజయనగరం జిల్లలో 1.53 కోట్ల రూపాయలు ఎన్సీడీసీ ఎళీశీణంతో కలుపుకొని 51 లక్షలు రూపాయలు రాయితీతో ప్రేతేకంగా ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సభ్యులకు తనఖా రుణాలు ఇవ్వటం జరిగిందని తెలిపారు. రాష్ట్ర గొర్రెల సమాఖ్య ద్వారా డ్వాక్రా మాదిరి ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సభ్యులకు యొక్క జీవిత భాగస్వాములుగా మహిళా సభ్యులకు సుమారు 500కోట్ల రూపాయలతో రాష్ట్రంలో ప్రత్యేక పథకం రాష్ట్ర గొర్రెల సమాఖ్య ప్రతిపాదనలు తాయారు చేస్తున్నారని కార్యనిర్వాహక అధికారి తెలిపారు.

పంటమార్పిడి పద్ధతులను అవలంబించాలి

జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్



విశాలాంధ్ర-గంట్యాడ, (విజయ నగరం): రైతులు అధిక దిగుబడి కోసం పంటమార్పిడి పద్ధతులను అవలంబించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ కోరారు. గంట్యాడ మండలం కొర్లాం గ్రామంలో బుధవారం నిర్వహించిన రైతన్న మీకోసం వర్క్‌షాప్‌లో జెసి పాల్గొన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని జెసి కోరారు. ముఖ్యంగా సంప్రదాయ వరి పంట బదులు పంటమార్పిడి చేయడంతోపాటు, ఉద్యాన సాగువైపు దృష్టి సారించాలని సూచించారు. ఇలా చేయడం ద్వారా రైతులు తమ ఆదాయాన్ని గణనీయంగా పెంచుకోవచ్చునని, తద్వారా జాతీయ ఆదాయం వృద్ధి చెందుతుందని అన్నారు. ఉద్యానసాగుతో పాటు కూరగాలు, పళ్లు, పువ్వులు తదితర సాగు ద్వారా ఎక్కువ ఆదాయం సముపార్జించవచ్చునని చెప్పారు. కొర్లాం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను జెసి పరిశీలించారు. తేమశాతాన్ని తనిఖీ చేశారు. నిబంధల గురించి సిబ్బందికి ఉన్న అవగాహనను తనిఖీ చేశారు. స్థానిక వెంకటరమణ రైస్ మిల్లును జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ట్రక్‌షీట్లను పరిశీలించారు. గోనె సంచులను, స్టాకును, మిల్లింగ్‌ను తనిఖీ చేశారు. మండలంలోని కొండతామరాపల్లిలో ఆదర్శరైతు జగన్నాధరాజు సాగు చేస్తున్న టమాటా తోటను జెసి పరిశీలించారు. ఆధునిక విధానాలను అవలంబిస్తూ అత్యధిక దిగుబడి సాధించినందుకు రైతును జెసి అభినందించారు. ఈ పర్యటనలో ఉద్యానశాఖ డిడి చిట్టిబాబు, తాహసీల్దార్ నీలకంటేశ్వరరెడ్డి, ఏఓ శ్యామ్‌కుమార్, సిఎస్‌డిటి సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

జాడపేట వ్యక్తికి మద్యం కేసులో రూ.4వేలు జరిమానా

విశాలాంధ్ర-రేగిడి: మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో జాడపేట గ్రామానికి చెందిన పేడాడ గణపతి కు 4,000 జరిమానా బుధవారం రాజాం జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు తీర్పు చెప్పింది. ఇటీవల రేగిడి పోలీసులు నిర్వహించిన మద్యం తనిఖీలో గణపతి మద్యం మత్తులో వాహనం నడిపినట్లు నిర్ధారించడంతో కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు. విచారణలో నిందితుడిపై జరిమానా విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

రైతన్న -మీకోసం వారోత్సవాలు



విశాలాంధ్ర-దెంకాడ: రైతన్న మీకోసం వారోత్సవాలలో భాగంగా బుధవారం మండల వ్యవసాయ అధికారిని టీ సంగీత పినతాడివాడ మరియు అక్కివరం గ్రామ సభలు లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఈ గ్రామ సభల్లో రైతులు తో చర్చించి రబీ 2025/26, ఖరీఫ్ 2026/2027, రబీ 2026/2027 కు సంబంధించి వ్యవసాయ ప్రణాళిక అనేది తయారు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం లో వివిధ పద్ధతులు ను రైతులు అవలిబించాలని తెలిపారు. మరియు డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేయాలని తెలిపారు. యూరియా వాడకం తగ్గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి దినేష్, మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు, పినతాడి వాడ ఎంపీటీసీ అచ్చం నాయుడు, పినతాడివాడ మాజీ సర్పంచ్ వల్లె భాస్కరరావు, వ్యవసాయ విస్తరణ అధికారి బి రామకోటి, గ్రామ వ్యవసాయ సహాయకులు రాంబాబు,గ్రామ రెవెన్యూ అధికారి రామచంద్రరావు, పంచాయతీ కార్యదర్శి రైతులు పాల్గొన్నారు.

వంగపండుకు డాక్టరేట్ ఇవ్వాలి

ఆడియో ఆవిష్కరణలో శివశంకర్ డిమాండ్



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రజా వాగ్గేయ కారుడు వంగపండు ప్రసాద్ కు గౌరవ డాక్టరేట్ ఇవ్వాలని ఎం.ఎస్.ఎం.ఈ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ పిలుపునిచ్చారు. స్థానిక జి.ఎస్.ఆర్ హోటల్ లో ఏం పిల్లడో ఎల్దా మొస్తవా అనే సాంగ్ ను ఆయన ఆవిష్కరించారు ఈసందరర్భగా శివ శంకర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర చరిత్రను ఆట పాటల రూపంలో ప్రజలకు అందించిన కవి వంగపండు ఆరన రాసిన గీతం ఉదయ భాస్కర్ దర్శకత్వంలో ఆధాడ మోహన్ గానంతో ప్రజల ముందుకు తేవడం ఎంతో సంతోషమని వంగపండుకు డాక్టరేట్ యిచ్చి ఆయన ఖ్యాతిని నిలపాలని తెలిపారు. ఉదయ భాస్కర్ .ఆదాడ మోహన్ రావు, గంటాన అప్పారావు. రాజు రేణుకా.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పసుపాం లో ఎమ్మెల్యే నాగ మాధవి ప్రజల సమస్యలపై ఆరా..

స్పందించని అధికారులపై ఆగ్రహం

విశాలాంధ్ర-పూసపాటిరేగ: నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పూసపాటిరేగ మండలం పసుపాం గ్రామంలో 'మన ప్రజలతో మన ఎమ్మెల్యే' కార్యక్రమం నిర్వహించింది. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని మౌలిక వసతుల మెరుగుదలపై సమగ్ర సమీక్ష చేసింది. ఎన్డీయే ప్రభుత్వం ప్రకటించిన సూపర్ 6 హామీల అమలు స్థితిని ప్రజలకు వివరించి అవగాహన కల్పించింది. పసుపాంలో మిగిలిన అంతర్గత రహదారుల పూర్తికి త్వరలో పథకం సిద్ధం చేస్తామని వెల్లడించింది. పాఠశాలలు, వెల్‌నెస్ సెంటర్ సేవలు, రవాణా, బ్యాంకింగ్, ఉన్నత విద్య అందుబాటులో లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులకు తక్షణ పరిష్కార చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న భూ సర్వే రికార్డు పొరపాట్లు, వన్ బి, అడంగల్ జారీ ఆలస్యాలు, వారసత్వ ఎంట్రీలు వంటి రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించింది. మండల రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి అన్ని సమస్యలను టైమ్--బౌండ్‌గా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే లోపం మాధురి తో పాటు, వాళ్ల శ్రీరాము, ధనుంజయ, పిన్నింటి కుమారు, ఈ జాబ్ కిరణ, వందనాలు అప్పలరాజు, జమ్మిరాజు, దుర్గ, పతివాడ శ్రీను, కోట్ల రఘు, రైత ఉపేంద్ర ,ఎన్డీయే కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, మహిళలు, యువత, రైతులు పాల్గొన్నారు.

కనిమెట్ట జాతీయ రహదారిపై వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పూసపాటిరేగ: కనిమెట్ట జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో భోగాపురం గ్రామానికి చెందిన ఇమ్మిడిశెట్టి ప్రసాదరావు(43) అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాకుళం పని మీద వెళ్లిన ప్రసాదరావు కారులో తిరిగి వచ్చి కనిమెట్ట వద్ద దిగాడు. రోడ్డు దాటుతుండగా అతి వేగంతో వచ్చిన ద్విచక్ర వాహనం బలంగా ఢీకొట్టగా తలకు తీవ్రమైన గాయం తగిలి ఘటన స్థలంలోనే మృతి చెల్లాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మన కవి సిరికి స్వామినాయుడు పురస్కారం అందుకోవడం గర్వకారణం

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండలం కసుమూరు గ్రామానికి చెందిన మన కవి సిరికి స్వామినాయుడు గురజాడ సాంస్కృతిక సమాఖ్య, విజయనగరం సభలో గురజాడ ఉత్తమ కవితా పురస్కారం నవ సాహితీ ఇంటర్నేషనల్-చెన్నై జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్, హైకోర్ట్ న్యాయమూర్తి, పద్మశ్రీ డాక్టర్ కొలకలూరి ఇనాక్ వారి చేతులమీదుగా అందుకోవడం తో మాకు ఎంతో సంతోషం గా ఉందని కుసుమూరు గ్రామానికి చెందిన కార్తికేయ తో పాటు ఆ గ్రామ పెద్దలు సంతోషం వ్యక్తం చేశారు.

నేడు జిల్లా సమీక్ష కమిటీ సమావేశం

విశాలాంధ్ర-విజయనగరం: గురువారంఉదయం 10.30 గంటలకు విజయనగరం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సమీక్ష కమిటీ సమావేశం రాష్ట్ర హోంశాఖమంత్రి జిల్లా ఇన్‌చార్జి మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన నిర్వహించబడుతుంది. ఈ సమావేశానికి ఎంఎస్ఎంఇ మంత్రి, ఎమ్మెల్యే ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు హాజరై జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ శాఖల పురోగతి, ప్రజా సేవల అమలు స్థితి వంటి అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు. జిల్లా అభివృద్ధి మరింత వేగవంతం కావడానికి తీసుకుంటున్న చర్యలు, పెండింగ్ పనుల పురోగతిపై ఈ సమావేశంలో చర్చిస్తారు.

..

రైతన్న- మీకోసం వర్క్‌షాప్ నిర్వహింపు

విశాలాంధ్ర-జామి: మండలంలోని జామి, మోకాస కొత్త వలస రైతు సేవా కేంద్రాలలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న- మీకోసం వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. అన్ని రైతు సేవా కేంద్రం లో వర్క్ షాప్ లు లైవ్ టెలికాస్ట్ గ్రామ వ్యవసాయ సహాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి ఎం. పూర్ణిమ వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక గురించి చర్చించడం, పంచసూత్రాలు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రి టెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాలా మద్దతు,అన్నదాత పీఎం కిసాన్ పథకం,మొదలుగునవి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు చిప్పాడ లక్ష్మి , ఎమ్ పి టీ సి లు చిప్పాడ సూర్యనారాయణ , టీ డి పి మండల పార్టీ అధ్యక్షులు వర్రి రమణ , పోలుపర్తి స్వామినాయుడు , రైతులు పాల్గొవడం జరిగింది.

రైతు ఆదాయం సర్క్యులర్ ఎకానమీ

జిల్లా జీ.వి.ఎ. పెరుగుదలకు రైతులే బలమైన ఆధారం

కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర-బొండపల్లి:జిల్లాలో వ్యవసాయ రంగాన్ని సమగ్రంగా బలోపేతం చేయడం, రైతుల ఆదాయాన్ని పెంచడం లక్ష్యంగా రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగా బుధవారం రాష్ట్రవ్యాప్తంగా రైతులతో వర్క్ షాపులు నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బొండపల్లి మండలం గొట్లాం రైతు సేవ కేంద్రంలో ఏర్పాటుచేసిన వర్క్ షాప్ లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమాన్ని రైతు ఆదాయం పెంపుతో కూడిన సర్క్యులర్ ఎకానమీ మోడల్‌గా ప్రభుత్వం గుర్తించిందని, ప్రతి శాఖ సమన్వయంతో వ్యవసాయ ఉత్పాదకతను పెంచే చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లా జి.వి.ఎ పెరుగుదలకు వ్యవసాయ రంగం కీలకమన్నారు. రైతు ఆదాయం పెరిగితే జిల్లా ఆర్థిక ప్రగతివేగవంతమవుతుందని పేర్కొన్నారు.రైతులను ఉద్యాన పంటల వైపు విస్తృతంగా ప్రోత్సహించాలని, ముఖ్యంగా ఆయిల్ పామ్, మామిడి, జీడిపప్పు వంటి పంటల్లో మొదటి ఐదు సంవత్సరాలు అంతర పంటలు వేసి అదనపు ఆదాయం పొందే అవకాశాలను వివరించాలని ఆదేశించారు.డ్రోన్లు, మట్టి ఆరోగ్య కార్డులు, మొబైల్ యాప్‌ల ద్వారా నిరంతర పర్యవేక్షణ వంటి అధునాతన టెక్నాలజీ వినియోగం వ్యవసాయంలో తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు.రైతుల ఉత్పత్తులకు విలువ జోడించేందుకు గ్రామ, మండల స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని, యువతను కూడా ఈ రంగంలో ప్రోత్సహించాలని సూచించారు.

డిసిసిబి చైర్మన్ నాగార్జున మాట్లాడుతూ

రైతుల ఆదాయం, జీవన ప్రమాణం పెరగాలంటే వినూత్న పద్ధతుల్లో, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలు పండించాల్సిన అవసరం ఉందని సూచించారు. పండిన పంటలను గ్రేడింగ్, ప్యాకింగ్, నాణ్యత ప్రమాణాలతో విక్రయిస్తే మంచి లాభాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వివరించారు.రైతులు పంటలు పండిస్తూనే అరకొర జీవితం గడుపుతున్నారనీ, ఈ పరిస్థితి మారాలంటే ప్రస్తుత పద్ధతులను మార్చాలని స్పష్టం చేశారు.వ్యవసాయ ఖర్చులను తగ్గిస్తూ, ఉత్పత్తిని పెంచే ఆధునిక సాంకేతికత వైపు రైతులను తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.అదేవిధంగా, డిసిసిబి తరఫున ఇళ్లలో రూఫ్ గార్డెనింగ్ కోసం సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పడాల అరుణ, బిజెపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, ఏఎంసి చైర్మన్ గోపాల్ రాజు, జనసేన ఇన్చార్జ్ సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి జిటి రామారావు, పలువురు రైతు సంఘం ప్రతినిధులు, రైతులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సురేష్ మల్టీస్పెషలిటీ హాస్పిటల్ లో అత్యున్నత జీర్ణాశయ లివర్ చికిత్సా సేవలు

విశాలాంధ్ర-రాజాం:రాజాం ప్రజలకు అత్యాధునిక జీర్ణాశయ మరియు లివర్ వైద్య సేవలను మరింత చేరువ చేయడానికి రాజాం పాలకొండ రహదారి జేజే హొటల్ ఎదురుగా ఉన్న సురేష్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా ప్రత్యేక వైద్యసేవలు ప్రారంభం కానున్నాయి. ఈ సేవలను మెడికవర్ హాస్పిటల్స్ శ్రీకాకుళం లో కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్‌గా పనిచేస్తున్న డా. మంచు చైతన్య (ఎండి, జనరల్ మెడిసిన్), డిఎన్బి,(గ్యాస్ట్రో) అందించనున్నారు.ప్రపంచ ప్రసిద్ధి గాంచిన, పద్మ విభూషణ పురస్కార గ్రహీత డా. డి. నాగేశ్వర రెడ్డి పర్యవేక్షణలో 6 సంవత్సరాలు ఆసియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంట్రాలోగి (ఏఐజి), హైదరాబాద్ లో పనిచేసి అనుభవం సంపాదించిన డా. చైతన్య, సాధారణం నుంచి అత్యంత సంక్లిష్ట స్థాయి వరకు అన్ని రకాల జీర్ణాశయ, లివర్ మరియు ప్యాంక్రియాస్ సంబంధిత వ్యాధుల చికిత్సలో అత్యున్నత నైపుణ్యం కలిగి ఉన్నారు.గ్యాస్, అజీర్ణం, పైల్స్, మలబద్ధకం, ఐబీఎస్, ఐబిడి, పిత్తాశయ రాళ్ళు (గాల్ స్టోన్స్), ప్యాంక్రియాటిటిస్, కొవ్వు కాలేయం, హెపటైటిస్, రక్తంతో వచ్చే మల సమస్యలు వంటి వ్యాధులతో పాటు అన్ని రకాల లివర్ సమస్యలపై ప్రత్యేక వైద్యసేవలు అందిస్తారు. అదనంగా ఈఆర్సిపి, థెరప్యూటిక్ ఎండోస్కోపీ, బారియాట్రిక్ (వెయిట్ లాస్) ఎండోస్కోపిక్ ప్రొసీజర్లు వంటి ఆధునిక చికిత్సా పద్ధతుల్లో కూడా ఆయనకు విశేష నైపుణ్యం ఉంది.రాజాం మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు మరింత సౌలభ్యం కోసం, డా. చైతన్య ప్రతి బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు రాజాం పాలకొండ రోడ్డు జేజే హొటల్ ఎదురుగా సురేష్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ లో ఓపి సేవలు అందించనున్నారు. ఈ సేవలను రాజాం పరిసర ప్రాంత ప్రజలు ఉపయోగించుకుని జీర్ణాశయ మరియు లివర్ సమస్యలకు సంబంధించి ఉత్తమ వైద్యసేవలు పొందాలని ప్రజలకు వైద్యులు తెలిపారు

విద్యార్థి జేపసీ ఆధ్వర్యంలోథాంక్యూ ఎమ్మెల్యే సార్ కార్యక్రమం

ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కాలేజీ మంజూరు కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే బేబి నాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: స్థానిక గాంధీ బొమ్మ కోడలి వద్ద ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన థాంక్యూ ఎమ్మెల్యే సార్ అనే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ ఏర్పడే 74 సంవత్సరాలు అవుతున్న 9 మంది ఎమ్మెల్యేలు మారిన బొబ్బిలి పట్టణానికి ప్రభుత్వ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల రాలేదని విద్యార్థి యువజన ప్రజా సంఘాలు ఎప్పటినుంచో ఈ సమస్యపై పోరాటం చేస్తుంటే ఇప్పటివరకు సమస్య తీరలేదని కానీ ప్రస్తుత బొబ్బిలి శాసనసభ్యులు గౌరవ ఆర్ వి ఎస్ కేకే రంగారావు గారు మనం ప్రేమగా పిలుచుకునే మన బొబ్బిలి యువరాజు బేబీ నాయన గారు స్పందించి విద్యార్థుల ప్రజా సమస్యలపై నిరంతరం మాట్లాడుతూ గత రోజు గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ని కలిసి ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి సమర్పించి జూనియర్ కాలేజ్ తీసుకురావడానికి కృషి చేస్తున్నారని, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ని కలిసి ఈ సమస్యని మరల తెలియజేసి పూర్తిస్థాయిలో రాబోయే విద్యా సంవత్సరం లోగా తరగతులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల బొబ్బిలికి ఆవశ్యకతమని ఆయన తెలియజేయడం జరిగిందని దీనికి బొబ్బిలి ప్రజలు మరియు విద్యార్థుల తరఫునుంచి ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ నాయకులు థాంక్యూ ఎమ్మెల్యే సార్ అని ఈరోజు గాంధీ బొమ్మ కూడలి వద్ద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు హేమంత్ అనిల్ ప్రసాద్ మరియు పట్టణ నాయకులు పాల్గొన్నారు

ప్రజా సేవలో తరిస్తున్న కే.జి.యో ఫౌండేషన్

గిరిజనులకు దుప్పట్లు పంపిణి

విశాలాంధ్ర-వేపాడ:మండలంలోని కొండగంగుపూడి పంచాయతీ శివారు బంగారయ్యపేట గ్రామంలో కెజియో ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం ఘనంగా జరిగింది. సమాజ సేవను పరమ వ్రతంగా తీసుకుని, నిరుపేదలకు అండగా నిరంతరం ముందుకు సాగుతున్న కెజియా ఫౌండేషన్ ఈసారి కూడా గిరిజన కుటుంబాల కోసం ఒక్క అడుగు ముందుకేసింది.గ్రామంలో నివసిస్తున్న ఆర్థికంగా వెనుకబడిన 20 మంది గిరిజనులకు శీతాకాలంలో ఉపయోగపడే రగ్గులను ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ బూర్జ బారికి ప్రసాదరావు స్వయంగా అందజేశారు.వారి చేతుల మీదుగా రగ్గులు అందుకున్న గిరిజన కుటుంబాలు అపార ఆనందం వ్యక్తం చేస్తూ, తమపై చూపిన మానవతా స్ఫూర్తిని కొనియాడారు.సమాజంలో బలహీన వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలన్న ధ్యేయంతో కెజియో ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రజల ప్రశంసలను,అందుకుంటున్నాయి.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఇలాంటి సంస్థలు ముందుకు వస్తే గ్రామాల్లో ఉన్న అవసరాలు తీర్చబడతాయి. ఫౌండేషన్ సేవాభావంఅనుసరణీయంఅనిఅభినందించారు.కార్యక్రమంలో బూర్జ బారికి ప్రసాదరావుతో పాటు అప్పలనాయుడు, చిన్నమ్మి, సైమన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఎర్త్ సమ్మిట్ గ్రామీణాభివృద్ధి కి ఉపయోగపడుతుంది

డిసిసిబి చైర్మన్ ఇమిడి నాగార్జున

విశాలాంధ్ర-చీపురుపల్లి :గ్రామాలును అభివృద్ధి చేయటానికి ఎర్త్ సమ్మిట్ దోహదపడుతుందిని విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు.చీపురుపల్లి లో విలేకరులతో మాటలు ఆడారు.గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ సాంకేతికత మరియు ఆర్థిక నూతన పరిష్కారాలపై దృష్టి సారిస్తూ, నాబార్డ్ ఐఏఎమ్ఏఐ తో కలిసి డిసెంబర్ 5 మరియు 6 తేదీల్లో గుజరాత్ రాష్ట్రం, గాంధీనగర్‌లో నిర్వహిస్తున్న 'ఎర్త్ సమ్మిట్ 2025 జరుగుతుందిని అన్నారు. ఎంపవరింగ్ అగ్రికల్చర్, రూరల్ టెక్ హ్యూమానిటీ' లో పాల్గొనడానికి అన్ని స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంకులు మరియు జిల్లా సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకుల ఎండీ లను మరియు అధ్యక్షులను ఆహ్వానించారు. ఈ ప్రతిష్టాత్మక సదస్సుకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ శ్రీ కిమిడి నాగార్జున గారు, అత్యంత ఆసక్తితో పాల్గొనబోతున్నారు.ఈ సదస్సు ద్వారా గ్రామీణ భారత్ అభివృద్ధికి నూతన సాంకేతికతలు, డిజిటల్ పరిష్కారాలు, మరియు ఆర్థిక సేవలలో కొత్త అవకాశాలను అధ్యయనం చేసే అవకాశం లభిస్తోందని , మా బ్యాంక్ రైతులకు, మహిళా సంఘాలకు, గ్రామీణ రంగ అభివృద్ధికి మరింత సేవ చేయడానికి ఈ వేదిక ఎంతో ఉవయోగకరం అవుతుంది అని ఆయన తెలియజేశారు.

విజన్ బిల్డింగ్ పై జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-గజపతినగరం:గజపతినగరంవెలుగు కార్యాలయంలో బుధవారం విజన్ బిల్డింగ్ పై జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెలుగు-డి ఆర్ డి ఏ అదనపు పథక సంచాలకులు కె. సావిత్రి విచ్చేసి అనంతరం ఆమె మాట్లాడుతూ జాతీయ గ్రామీణ జీవనోపాదుల మిషన్ ద్వారా తీసుకొన్న రెండవ విడత, మూడవ విడత మోడల్ మండలాల సమైఖ్య సిబ్బంది మరియు గజపతినగరం మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులతో రాబోయే ఐదు సంవత్సరాలలో సంస్థలను బలోపేతం చేయడానికి లక్ష్యం చేరుకోవడానికి ఎటువంటికార్యాచరణ రూపొందించాలి, నిర్వహించాలి, నాయకత్వ బలోపేతం, మహిళా నాయకుల సామర్థ్యాలు పెంపు మొదలగు విషయాలు చర్చించారు. అదేవిధంగా సమాఖ్య స్థాయిలో ప్రాధాన్యతల గూర్చి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక తయారుచేసి దీనిద్వారా బిజినెస్ డెవలప్మెంట్ ప్లాన్ తయారు చేసుకొని తద్వారా భవిష్యత్తులో సంస్థల యొక్క లక్ష్యాలను సాధించి సంస్థలను ఆదర్శంగా తయారు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థాగత డి పి ఎం ఏ. చిరంజీవి, బ్యాంక్ డిపిఎం జె. లక్ష్మ నాయుడు, ఏ పీ ఎం లు నారాయణరావు, విశ్వేశ్వరరావు, పద్మ, శేషగిరిరావు మరియు సిసిలు, వివో ఏలు, వివో లు తదితరులు పాల్గొన్నారు:

మాజీ పిఏసిస్ అధ్యక్షులు కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర-తెర్లాం:ఇటీవల బొబ్బిలి నియోజవర్గం,పిఏసిస్ చైర్మన్ నర్సుపల్లి వెంకటేశ్వర రావు తండ్రి మాజీ పిఏసిస్ అధ్యక్షుడునర్సుపల్లిఅప్పలస్వామి అనారోగ్యం కారణంగా మృతి చెందారు.విషయంతెలిసివిజయనగరంజిల్లాపరిషత్‌చైర్మన్,వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు బుధవారం తెర్లాం గ్రామం వెంకటేశ్వర రావు స్వగృహము నందు అప్పలస్వామి చిత్రపటానికి పూలమాలవేసినివాళు లర్పించికుటుంబసభ్యులనుపరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు నర్సుపల్లి బాబ్జి , బొబ్బిలి ఎంపీపీ ప్రతినిధి శంబంగి వేణుగోపాల్ , వైఎస్ఆర్ సీపీ మండల పార్టీ అధ్యక్షులు సత్యం నాయుడు, ఎంపీపీ ఉమాలక్ష్మి, జడ్పిటిసి ప్రతినిధి రామారావు, వైస్ ఎంపీపీ సత్యనారాయణ , ఇతర ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వసూళ్ళను ముమ్మరం చేసి లక్ష్యాలను అధిగమించాలి

విశాలాంధ్ర-విజయనగరం:రెవెన్యూ వసూళ్ళను ముమ్మరం చేసి లక్ష్యాలను అధిగమించాలని రెవెన్యూ సిబ్బందికి, కార్యదర్శులకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు.సచివాలయాల వారీగా వారాంతపు రెవెన్యూ వసూళ్ళను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తి,ఖాళీస్థలముల పన్నులను, నీటి చార్జీలను త్వరితిగతిన వసూలు చేసి లక్ష్యాలను అధిగమించాలన్నారు. పన్ను వసూళ్ల విషయంలో నిర్లక్ష్యం వహించే కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామన్నారు. క్షేత్రస్థాయి ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలు కూడా సహకరించి సకాలంలో పన్నులను చెల్లించాలన్నారు. నీటి చార్జీలను చెల్లించని ఎడల కులాయి కనెక్షన్లను తొలగించి వేస్తామన్నారు. దీర్ఘకాల బకాయిదారులకు రెడ్ నోటీసులు జారీ చేసి పన్నులు కచ్చితంగా వసూలయ్యే విధంగా కృషి చేయాలన్నారు.

జాతీయ వేదికపై మెరిసిన అభ్యాస్ స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-గరివిడి:ప్రాంతంలోని అభ్యాస్ స్కూల్‌కి చెందిన విద్యార్థులు వై. సాయినవ్య (7వ తరగతి), కె. హరిప్రియ (7వ తరగతి), జి. హిమవర్షిణి (5వ తరగతి), కె. లుహిత శ్రీసాయి (3వ తరగతి) జాతీయ స్థాయి వేదికపై తమ నృత్య ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. చిన్న వయస్సులోనే భారతీయ శాస్త్రీయ నృత్యకళల పట్ల అభిరుచి, పట్టుదల, నైపుణ్యం చూపుతూ వేలాది మంది నర్తకుల మధ్య నిలబడి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ ప్రదర్శన ద్వారా అభ్యాస్ స్కూల్ గరివిడి పేరు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింతగా ప్రతిష్ఠను సంతరించుకుంది. విద్యార్థుల ప్రతిభపై గర్వం వ్యక్తం చేస్తూ పాఠశాల వ్యవస్థాపకులు ఎ. సుధీర్, ప్రధానోపాధ్యాయులు జి. నరసింగరావు శుభాకాంక్షలు తెలియజేశారు.సాంప్రదాయ నృత్యోత్సవం 2025తో నెల్లూరు మరోసారి దేశ దృష్టిని ఆకర్షించింది. నవంబర్ 30న నిర్వహించిన ఈ ప్రతిష్టాత్మక వేడుక గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లక్ష్యంగా సాగింది. ఒకే వేదికపై అత్యధిక సంఖ్యలో నర్తకులు ఏకకాలంలో భారతీయ శాస్త్రీయ నృత్య రూపాలను ప్రదర్శించడం ద్వారా రికార్డు నమోదు చేయడం ఈ వేడుక ప్రధాన ఉద్దేశం. దేశం నలుమూలల నుంచి చేరుకున్న వేలాది నర్తకులతో నెల్లూరు కళారంగాన్నే తలపించేలా మారింది. సాంప్రదాయ నృత్యోత్సవం వ్యవస్థాపకుడు శ్రీ ఆనంద్ గౌతమ్ నాయకత్వంలో నిర్వహించిన ఈ ప్రదర్శన నృత్యాభిమానులకు దృశ్య విందుగా నిలిచింది. భారతీయ నృత్యకళల పరిరక్షణకు, యువతలో శాస్త్రీయ నృత్యాలపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం విశేషంగా దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు. సమాన లయ, తాళం, భంగిమలతో వేలమంది నర్తకులు ఒకేసారి ప్రదర్శన ఇవ్వడం అరుదైన సందర్భంగా మారి అన్ని ప్రాంతాల ప్రేక్షకులను ఆకట్టుకుంది.

ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలి

ఎంపీడీవో పప్పు సుదర్శన్



విశాలాంధ్ర-మెంటాడ:మండలంలోని సచివాలయ సిబ్బంది ప్రజలకు మరింత చేరువై సేవ చేయాలని ఎంపీడీవో పప్పు సుదర్శన్ సూచించారు. బుధవారం మీసాలపేట, చల్లపేట, కొంపంగి సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన సిబ్బంది హాజరు పట్టికతో పాటు పలు రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో సుదర్శన్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సచివాలయ సిబ్బంది కీలక పాత్ర పోషించాలని, ప్రజలకు అవసరమైన సేవలు అందుబాటులో ఉండేలా నిరంతరం కృషి చేయాలని సూచించారు. సమయపాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రికార్డుల పరిశీలనలో సంతృప్తి వ్యక్తం చేశారు.తదుపరి మీసాలపేట అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీవో అక్కడ పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం ఆహారం అందించాలని అన్నారు. రికార్డులు పరిశీలించారు. పిల్లలకు ప్రతిరోజూ వేడి నీళ్ళు ఇవ్వాలనీ, జ్వరం, దగ్గు వంటి సమస్యలు ఉన్నప్పుడు వెంటనే ఏఎన్ఎంను సంప్రదించి తగిన వైద్య సూచనలు తీసుకోవాలని సూచించారు. సాయంత్రం ఇంటికి తిరిగి పంపే సమయంలో అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు పిల్లలను సురక్షితంగా ఇంటికి చేర్చడం తప్పనిసరి అని తెలిపారు.సచివాలయ సిబ్బంది సాయంత్రం ఐదు గంటల వరకు విధులకు హాజరుగా ఉండాలని ఎంపీడీవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహంతి సత్యారావు మీసాలపేట పంచాయతీ కార్యదర్శి తాతారావు, రాబంద కార్యదర్శి సత్యనారాయణ, చల్లపేట కార్యదర్శి యస్.లక్ష్మీ,సచివాలయంసిబ్బందితదితరులుపాల్గొన్నారు.

కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపించాలి

స్టూడెంట్స్ మద్దత్తు కోరిన డాక్టర్ బొత్స అనూష

విశాలాంధ్ర-చీపురుపల్లి:ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయానికి ప్రజల నుండి సేకరిస్తున్న కోటి సంతకాలతో కలు తెరిపించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. బుధవారం నాడు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ తనయురాలు డాక్టర్ బొత్స అనూష సారాజ్యంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి చీపురుపల్లి పట్టణంలోని ఆదర్శ డిగ్రీ కాలేజీ, యస్. వి. ఆర్. డిగ్రీ కాలేజీ గాయత్రి జూనియర్ కళాశాల, సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టూడెంట్స్ అధ్యాపక బృందం నుంచి విశేషం స్పందన లభించింది మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రతిపక్షం చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమం చీపురుపల్లి మండలంలో పెద్దఎత్తున కొనసాగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంతం, జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, ,యువజన విభాగం అధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ, రాష్ట్ర వైస్సార్సీపీ కార్యదర్శి దన్నా న జనార్దన్, నియోజకవర్గం వాలంటరీ విభాగ అధ్యక్షులు బెల్లాన త్రినాధరావు, స్టూడెంట్ విభాగం అధ్యక్షులు బమ్మిడి కార్తీక్, వైస్సార్సీపీ నాయకులు పతివాడ రాజారావు, నియోజకవర్గం మేధావుల వర్గం అధ్యక్షులు యమ్ ఎస్ ఎన్ రాజు మాస్టర్, ఎంపీటీసీ లు, గెరిడి రామదాసు, కోసిరెడ్డి రమణ, ముళ్ళు పైడిరాజు, నియోజకవర్గం వైస్సార్సీపీ డిజిటల్ మేనేజర్ కర్రోతు ప్రసాద్, స్కూల్ కమిటీ చైర్మన్ గవిడి సురేష్, కర్రోతు రమణ, వార్డు మెంబెర్స్ సూరు దుర్గారావు, తమ్మిన శేఖర్ పాత్రుడు, మీసాల పోలీస్, కర్ణపు అది, నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ ప్రభాత్, ఇప్పిలి తిరుమల, మీసాల సీతారాం, డబ్బాడ ఆనంద్, అఖిల్, వెంకీ, దన్నాన సత్యం, రాంకీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహింపు

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో బుధవారం స్థానిక నాన్ భవిత కేంద్రం యందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి మరియు స్థానిక జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎస్ ఎం రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సహిత విద్య విభాగము ద్వారా దివ్యాంగులైన విద్యార్థులకు ప్రభుత్వము అందజేయుచున్న వివిధ పథకాలను సౌకర్యాలను గూర్చి తల్లిదండ్రులకు వివరించడం జరిగినది. దివ్యంగులైన పిల్లలు కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి ప్రభుత్వము చేయుచున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను గూర్చి వివరించడం జరిగినది. దివ్యంగులైన విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తగు శ్రద్ధ వహించి వారికి అవసరమైన సేవలు అందించాలని వారి యొక్క అంగవైకల్యాన్ని అధిగమించాల ప్రోత్సహించాలని కోరడమైనది. మండల స్థాయిలో నిర్వహించబడిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు జి. శంకర్రావు, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బి. నాగభూషణరావు, సాహితి విద్య విభాగం ఉపాధ్యాయులు, ఏ సూర్యారావు మారోజు సూర్యనారాయణ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళాసంఘాలుఅన్నిరంగాల్లోఅభివృద్ధిచెందాలి

ఎంపీడీవో ఐ సురేష్

విశాలాంధ్ర-చీపురుపల్లి:మహిళా సంఘాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఎలా ఉన్న ఐదేళ్లలో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చీపురుపల్లి ఎంపీడీవో ఐ సురేష్ కోరారు. చీపురుపల్లి మండల సమైక్య ఆధ్వర్యంలో బుధవారం నాడు నిర్వహించిన శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలు చిన్న సామర్పెద్ద తేడా లేకుండా గ్రామాల వారీగా రానున్న ఐదు సంవత్సరాలలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు సాధించాలో ప్రణాళికలు సిద్ధం చేసుకుని వారి కలలను సహకారం చేసుకోవాలన్నారు. మండలం లో గల అన్ని మహిళా సంఘాలును బాగా నడిపించు కోవాలి అని, తద్వారా బ్యాంకు నుండి, వెలుగు నుండి, స్త్రీనిధి నుండి అప్పులు తీసుకొని , జీవనోపాధులకు ఉపయోగించికొని, మంచి అభివృద్ధి సాధించుకొని, మహిళల జీవితాల్లో వెలుగులు నిండాలని ఆయన కోరారు. అదే విధముగా వ్యవసాయరంగం అభివృద్ధి కి అవసరం అయిన సహాయం మరియు కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం కోసం చర్యలు చేపట్టడం జరుగుతుంది ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ డి పి ఎం జి సీతారామయ్య , ఏపిఎం ఎన్. అప్పలనాయుడు, డి జి ఎం దుర్గాప్రసాద్, సీసీలు వివోఏలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు

భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల వేడుకలు

విశాలాంధ్ర-మెరకముడిదాం:మండలం లోబుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఎంపీపీ స్కూల్ మెరకముడిదాం రెగ్యులర్ (భవిత కేంద్రం) నందు అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు ఎం చంద్రశేఖర్ మరియు టీ ధర్మశ్రీ మాట్లాడుతూ మేనరిక వివాహాలు విడనాడితే అంగవైకల్యానికి గురికాకుండా ఉండొచ్చు అని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం దివ్యాంగులకు ఇస్తున్నటువంటి రాయితీలు, ఉపకరణాలు గూర్చి వివరించారు. ప్రభుత్వం దివ్యాంగులకు విద్య ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలోమెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. తిరుపతిరావు, ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేతేటి రామకృష్ణ, పిటి ఐ ఎన్ నవీన్ కుమార్, సహిత విద్య ఉపాధ్యాయులు ఎం సత్యనారాయణ, పి రవికుమార్ మరియు దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

రైతన్న మీకోసం కార్యక్రమం

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో బుధవారంరైతన్న మీకోసం కార్యక్రమం కుసుమూరు గ్రామంలో కార్యక్రమము యొక్క ఐదు ప్రిన్సిపుల్స్ ను రైతులకు వివరించి తదుపరి ముఖ్యమంత్రి ప్రత్యక్ష ప్రసార కార్యక్రమము ను రైతులతో కలిపి వీక్షించటము జరిగినది. సహాయ వ్యవసాయ సంచాలకులు బొబ్బిలి ఎం. మధుసూదన్ రావు, మండల వ్యవసాయ అధికారి బి. శ్రీనివాసరావు, వి ఏ ఏ జి. మధు , ఎస్.సూర్యనారాయణ రైతులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహణ కార్యక్రమం

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సౌజన్యంతో తెర్లాం మండలం నందబలగ గ్రామంలో భూసార పరీక్షల ఫలితం ఆధారముగా మొక్కజొన్న మరియు వరి పంటపై ఎరువులు యాజమాన్యం పద్ధతులను సహాయ వ్యవసాయ సంచాలకులు బొబ్బిలి,ఎం. మధుసూదన్ రావు రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. శ్రీనివాసరావు ఏ ఈ ఓ వి..వెంకటేశ్వరరావు, సర్పంచ్ జి.శ్రీనివాసరావు ,ఎంపీటీసీ ఏ.నూకంనాయుడు రైతులు పాల్గొన్నారు.

వికలాంగులను ప్రభుత్వం సదుపాయాలు కల్పిస్తోంది

ఎంఈఓ వెంకటరమణ

విశాలాంధ్ర-విజయనగరంఫోర్ట్:బొండపల్లిమండలం అంబటివలస భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ వెంకటరమణ మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాలలో సకలాంగులతో సమానంగా పోటీ పడుతున్నారన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తుందని పేర్కొన్నారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులకు మిఠాయిలను, భోజనాలను అందజేశారు.అంబటి వలస ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎరుకొండ ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు కే.శ్రీనివాసరావు, కే.రామునాయుడు, భవిత కేంద్ర ఉపాధ్యాయులు ఎస్. సూర్యనారాయణ, ఎం.లక్ష్మణరావు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డాక్టర్ రాజేష్ పరామర్శ

విశాలాంధ్ర-సంతకవిటి/రాజాం: సంతకవిటి మండలం గొల్లవలస గ్రామ మాజీ సర్పంచ్ కొరికాన మధుసూదన రావు ఇటీవలే మృతి చెందిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి వారి కుమారుడు కొరికాన వినయ్, కుమార్తె సౌజన్య లను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన రాజాం నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇంచార్జి డా. తలే రాజేష్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహన్ రావు ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి జిల్లా కార్యదర్శి కనకాల సన్యాసి నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ గంగ్రెటి కేసరి, జిల్లా కల్చరల్ విభాగం అధ్యక్షులు డా.బి.సరేంద్ర, మండల పార్టీ యూత్ అధ్యక్షులు దాసరి దాలి నాయుడు, ఎంపీటీసీ టి. కాశి, వైస్ సర్పంచ్ వి. ఎల్లంనాయుడు, వి.జగన్నాథం, కే. శంకర్ రావు మరియు గ్రామ వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
విజయనగరం
పేజీ 3
గురువారం, 4, డిసెంబర్ 2025

కమిషనర్ సచివాలయాలను ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-విజయనగరం: క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా బుధవారం విజయ నగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పలు ప్రాంతాల్లో పర్యటించారు. పారిశుధ్య విధానాన్ని గమనించారు. సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అన్న క్యాంటీన్ పరిశీలించారు. ముందుగా పారిశుధ్య పనితీరును గమనించారు.పారిశుధ్య సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. రహదారులపై చెత్తాచెదారాలు నిల్వ ఉండరాదని సూచించారు. నిర్దిష్ట సమయానికి విధులకు హాజరై పనులు ముగించుకోవాలి అని చెప్పారు. దోమల అధికంగా ఉన్న ప్రాంతాలలో యాంటీ లార్వా ఆపరేషన్ లను చేపట్టాలన్నారు. ఆ తర్వాత 50వ సెంటర్ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోని, స్వచ్ఛ సచివాలయంగా తీర్చిదిద్దాలని చెప్పారు. అనంతరం అన్న క్యాంటీన్ ను సందర్శించి, ప్రజలకు అందుతున్న ఆహారం వంటి విషయాలు, పరిశుభ్రత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

ఆంధ్ర పోలీస్ స్టేషన్లో వాహనాలు వేలం

అక్రమ మద్యం ధ్వంసం

విశాలాంధ్ర-మెంటాడ: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఉపయోగించి అక్రమంగా పట్టుబడిన వాహనాలను ఆంధ్ర పోలీస్ స్టేషన్లో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఆంధ్ర ఎస్సై సీతారాం సమక్షంలో బుధవారం వేలం వేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఏ.యస్.దొర పాల్గొన్నారు. ఈ వేలంలో ద్విచక్ర వాహనాలు 4, ఆటోరిక్షాలు 3 విజయవంతంగా వేలం నిర్వహించి బిడింది. వాటి ద్వారా వచ్చిన మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. సంబంధిత ఎక్సైజ్ కేసులకు సంబంధించి మొత్తం 36 కేసుల్లోని స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యం ను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ధ్వంసం చేసినట్లు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెంట్ ఏ.యస్.దొర తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వేలంపాట లబ్దిదారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మీటింగ్

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 5న మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించనున్నామని విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వ బడులు, బలోపేతం కొరకు సమాజ భాగస్వామ్యంతో 68 పాఠశాలల్లో, ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పండగ వాతావరణం లో జరపడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మెగా పేరెంట్స్, మీటింగ్ కు, ప్రజా ప్రతినిధులు, విద్యావేత్తలు, దాతలు, పూర్వ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారులు కోరారు.

శ్రీ సోమేశ్వర పెట్రోల్ బంక్ తనిఖీ

విశాలాంధ్ర-బాడంగి: బాడంగి మండలం కామన్నవలస దగ్గర ఉన్న శ్రీ సోమేశ్వర ఐఓసిఎల్ పెట్రోల్ బంక్ ను బాడంగి మండలం అగ్నిమాపక కేంద్రం సబ్ ఇన్స్పెక్టర్ వి. రామ సూర్యారావు సిబ్బందితో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ సిబ్బందికి అగ్ని ప్రమాద భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపక కేంద్రం సబ్ ఇన్స్పెక్టర్ అక్కడ పనిచేస్తున్న సిబ్బందితో ఫైర్ సేఫ్టీ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఓ సి ఎల్ పెట్రోల్ బంక్ యజమాని పాలవలస గౌరు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-వేపాడ: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం వల్లంపూడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారులు ఎస్. నాగభూషణరావు, పి.వాల భాస్కర్‌రావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్.ఎం. ఎస్.ఎస్., పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. వెంకు నాయుడు, బి. రమేష్, రాముడు, ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్. సత్యవతి, సిహెచ్. జయంతి, ఎన్. విజయలక్ష్మి పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు వివిధ రకాల వైకల్యాలు ఏర్పడటానికి గల కారణాలను వివరించారు. ప్రభుత్వం దివ్యాంగుల కోసం అమలు చేస్తున్న పథకాలు, అందజేస్తున్న సేవలు, హక్కులు, అవకాశాలపై అవగాహన కల్పించారు. సందర్భంగా దివ్యాంగులైన పిల్లలకు బహుమతులు అందజేశారు.

కంపోస్టు పిట్స్ పనులు త్వరితగతిని పూర్తి చేయాలి

విశాలాంధ్ర-రేగిడి: రేగిడి మండలంలో ఉపాధి హామీ పనుల పురోగతిపై బుధవారం జరిగిన సమావేశంలో పారం పాండ్స్, కంపోస్టు పిట్స్, ట్రెంచ్ వర్కులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఏపీవో హరినాథ్ సూచించారు. మెట్టు పొలాలకు ఉన్న చిన్నకారు రైతులకు పారం పాండ్స్, పండ్లతోటల ఏర్పాట్లు పై అవగాహన కల్పించాలని, సాంక్షన్ లో ఉన్న పారం పాండ్స్, గ్రామాల్లో కంపోస్టు పిట్స్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జేఈ మురళి, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

సోంపురం వర్మీ కంపోస్ట్ కేంద్రం పరిశీలించిన

ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ

విశాలాంధ్ర- వేపాడ: మండలంలోని సోంపురం సచివాలయంలో గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని బుధవారం ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ సందర్శించారు.ఈ సందర్భంగా రైతన్న మీకోసం కార్యక్రమంలో లేవనెత్తిన సమస్యలపై వర్క్‌షాప్ నిర్వహించి, వాటి పరిష్కారానికి అధికారులకు సూచనలు జారీ చేశారు. తరువాత చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీఓ,ప్రాంగణం చుట్టూ తక్షణమే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శి వి.కృష్ణారావుని ఆదేశించారు.తదితెత్తను వర్మీ కంపోస్ట్ తయారీలో వినియోగించడంపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు.అలాగే పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను వేర్వేరుగా సక్రమంగా నిల్వ చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను కూడా ఎంపీడీఓ పరిశీలించి, లక్ష్యాలకు అనుగుణంగా నాణ్యతతో పనులు కొనసాగించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ఉగ్గిన శ్రీనివాస్ స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొన్నారు.

ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలి: మండల మహిళా శిక్షణ

విశాలాంధ్ర-గరివిడి: బుధవారం మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళా ప్రత్యేక విజన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమంలో సంఘ సేవకులు, సంఘ బాధ్యులు, సంఘ సమన్వయకర్తలు పాల్గొన్నారు. శిక్షణలో వచ్చే ఐదు సంవత్సరాల్లో ప్రతి గ్రామ సంఘం, ప్రతి మహిళా సంఘం, ప్రతి సభ్యురాలు ఆర్థికంగా బలపడుతూ సుస్థిరత సాధించాలి అనే లక్ష్యంతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏపిఎం ధనలక్ష్మి మాట్లాడుతూ, మహిళలు ఆర్థిక రంగంలో ముందంజ వేస్తే కుటుంబాలు మాత్రమే కాదు సమాజం కూడా బలపడుతుందని తెలిపారు. విజన్ శిక్షణ ద్వారా ప్రతి మహిళ తన లక్ష్యాలను నిర్దేశించి, ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించి, పొదుపు అలవాటును పెంపొందించుకోవాలని, ప్రతి మహిళా సంఘం, గ్రామ సంఘం, మండల మహిళా సమైక్యం ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు.శిక్షణలో ఆదాయ వృద్ధి, స్వయం ఉపాధి, పెట్టుబడి, పొదుపు, ఆర్థిక స్వావలంబన అంశాలపై నిపుణులు వివరాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాంత సమన్వయకర్త దుర్గా ప్రసాద్ గారు, లెక్కల అధికారి, సంఘ సేవకులు, సంఘ బాధ్యులు, సంఘ సమన్వయకర్తలు మరియు సభ్యులు పాల్గొన్నారు.నిర్వాహకులు మహిళల ఆర్థిక పురోగతికి విజన్ శిక్షణ కీలకమని, మహిళలు ఆర్థికంగా బలపడితేనే సమాజ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.

సామాజిక పురోగతికి కొండబాబు కృషి అభినంద నీయం : భీశెట్టి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: విజయనగరం జిల్లాలో విభిన్న ప్రతిభా వంతులను ఒక చోటకు చేర్చి సామాజిక పురోగతి కోసం దవడ కొండబాబు చేస్తున్న కృషి అభినంద నీయమని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. బుధవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా శ్రీ విజయదుర్గ దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జిల్లా పౌర వేదిక ఆధ్వర్యం లో దవడ కొండబాబు ని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ కొండబాబు విభిన్న ప్రతిభావంతులతో పాటుగా హిజ్రాలు,మరియు వయోవృద్ధులను అక్కున చేర్చుకొని వారికి అండగా ఉంటున్నారని,ప్రభుత్వ పథకాలు విజయనగరం జిల్లాలో విభిన్న ప్రతిభా వంతులకు దిగువ స్థాయిలో చేరేందుకు విపరీతంగా కృషి చేస్తున్నారని అన్నారు,గత ప్రభుత్వం లో పెద్ద స్థాయిలో విభిన్న ప్రతిభా వంతులకు మూడు చక్రాల మోటారు సైకిళ్లు ఇప్పించారని కరోనా సమయంలో అందరినీ సమన్వయ పరిచి గొప్ప సేవలు అందించారని,ఉత్తరాంధ్ర లో విభిన్న ప్రతిభా వంతులకు ఎటువంటి ఆపద వచ్చినా తనకు తోచిన సహాయం చెయ్యడంలో కొండబాబు ముందు ఉంటారని అంతర్జాతీయ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవం రోజున కొండబాబును సత్కరించడం ఆనందంగా ఉందని భీశెట్టి అన్నారు ఈ కార్యక్రమంలో పౌర వేదిక ప్రధాన కార్యదర్శి జలంత్రి రామచంద్ర రాజు,ఉపాధ్యక్షుడు పీడిక ప్రభాకరరావు,ఇప్పలవలస గోపాలరావు, తాడేపల్లి నాగేశ్వరరావు,అల్లంశెట్టి నాగభూషణం, బోర రమేష్,రేగాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

5 నుండి 7 వరకు జిల్లా కేంద్రంలో వైద్యుల జాతీయ సదస్సు

డాక్టర్ వి ఎస్ ప్రసాద్, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈనెల 5 నుండి 7 వరకు జిల్లా కేంద్రంలో వైద్యుల జాతీయ సదస్సును నిర్వహిస్తున్నామని ఐ ఎం ఏ స్ జి పి హెడ్ క్వార్టర్స్ డీన్ డాక్టర్ వి ఎస్ ప్రసాద్, ప్రోగ్రాం ఛైర్మన్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం స్థానిక ఐ ఎం ఏ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 5 నుండి 7 వరకు జిల్లా కేంద్రంలో వైద్యుల జాతీయ సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. దీనికి ముఖ్య అతిథి గా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దిలీప్ భానుషాలి, జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ విదీనహాఫ్, జాతీయ కోశాధికారి డాక్టర్ పీయూష్ జైన్. విచ్చేయడం జరుగుతుందన్నారు.ప్రతి సంవత్సరం డిసెంబర్ లో ఐఎంఏ కాలేజ్ ఆఫ్ జనరల్ ప్రాక్టీషనర్స్ జాతీయ స్థాయిలో వైద్యుల సదస్సు నిర్వహిస్తుందన్నారు. డీన్ గా నేను గత సంవత్సరం ఎన్నిక అయినందున డిసెంబర్ 5,6,7 తేదీలలో విజయనగరం యస్.కన్వెన్షన్ లో వైద్యుల జాతీయ సదస్సు నిర్వహించుటకు విజయనగరం ఐ ఎం ఏ సంస్థకు అవకాశం లభించిందన్నారు. ఈ జాతీయ సదస్సులో వైద్యుల నైపుణ్యాభి వృద్ధికి వివిధ అంశములపై వివిధప్రాంతముల నుండి అనుభవ బోధకులు ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్యంగా కృత్రిమ మేధస్సు వైద్య రంగం మీద ప్రభావం పై వైద్యులలో వున్న అపోహలను తొలగించడానికి చెన్నై నుండి ప్రొఫెసర్ అరుల్ రా జ్ ప్రసంగిస్తారన్నారు. ప్రపంచ ఆరోగ్యానికి కుటుంబ వైద్య పాత్ర మీద ప్రొఫెసర్ జయలాల్, యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ మీద ఢిల్లీ నుండి డాక్టర్ నరేంద్ర సైని, వైద్యంలో రోగి భద్రతా సంఘటనపై,డాక్టర్ బోరా గౌహతి ప్రసంగిస్తారన్నారు.వైద్యుల నైపుణ్యాభివృద్ధితో సమాజంలో మంచి ఆరోగ్యాన్ని స్థాపించవచ్చన్న ధ్యేయంతో ఐ ఎం ఏ ప్రతి సంవత్సరం ఇటువంటి సదస్సులను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సదస్సులో ఐ ఎం ఏ నిర్వహించిన కోర్సుల్లో ఉత్తీర్ణులైనవారికి జాతీయఅధ్యక్షులు కాన్వొకేషన్ డిగ్రీ ప్రధానమ చేస్తారని ఆ ది తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ మధుకర్, పాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ జె సి నాయుడు,విజయనగరం ఐ ఎం ఏ ఛైర్మన్ డాక్టర్ వి. అశోక్, సెక్రెటరీ డాక్టర్ ఎల్. శ్రీనివాసరావు, విజయనగరం అప్నా ప్రెసిడెంట్ డాక్టర్ బి. మహేంద్ర గిరి, సెక్రెటరీ డాక్టర్ చంద్ర దేవ్ వర్మ , డాక్టర్ భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులు భారం కాదు

సమాజంలో వారు కూడాభాగం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కృష్ణప్రసాద్

విశాలాంధ్ర-విజయనగరం: బుధవారం ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఏ కృష్ణ ప్రసాద్ ఆనంద గజపతి ఆడిటోరియం లో ఏర్పాటుచేసిన కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా హాజరైనారు. జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు, హిజ్రాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం జరుపుకుంటాము. ఈ దినోత్సవాన్ని నిర్వహించడం యొక్క ప్రధాన ఉద్దేశం-సమాజంలో ఉన్న దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాలు, హక్కులు, అవకాశాలపై అవగాహన కల్పించడం. దివ్యాంగులు శారీరకంగా, మానసికంగా, కొన్ని పరిమితులు ఎదుర్కొంటారు, వారి ప్రతిభ,పట్టుదల,నిబద్ధత మాత్రం అసాధారణంగా ఉంటుంది. వారికి సమాన అవకాశాలు కల్పించినప్పుడు వారు సాధించ గలిగిన విజయాలు ప్రపంచానికి స్ఫూర్తిగా నిలుస్తాయి. వ NALSA యొక్క "మానసిక ఆరోగ్యం మరియు మానసిక వైకల్యం ఉన్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024" అనేది విభిన్న ప్రతిభావంతులకు న్యాయమందేలా చేయడానికి ఉద్దేశించబడింది మానసిక అనారోగ్యం మరియు మానసిక వైకల్యం ఉన్నవారికి అవసరమైన చట్టపరమైన మరియు సామాజిక సేవలను అందించడం పౌర పరిపాలన క్రిమినల్ లేదా ఇతర కేసులలో వారికి చట్ట రమైన సేవలు అందుబాటులో ఉండేలా చూడటం ఈ వ్యక్తుల ప్రత్యేక అవసరాలపై అవగాహన ఉన్న ప్యానెల్ న్యాయవాదులు మరియు పేరా లీగల్ వాలంటీర్లతో కూడిన ప్రత్యేక విభాగాన్ని ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయడం వంటి సేవలను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అందిస్తున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జీవి చిట్టి రాజు, ఎస్సీ కార్పొరేషన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఇంచార్జి ఏడీ డి. వెంకటేశ్వరరావు, రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ కెఆర్డి ప్రసాదరావు, ఎస్ఎస్ఏ కోఆర్డినేటర్ ఎన్ సూర్యారావు, బధిరుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ ఆర్ మోదలగు వారు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లస్థలాలు

సర్టిఫికెట్ల మంజూరులో ఆలస్యం చేయొద్దు

కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం: అర్హులందరికీ ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా కృషి చేయాలని, దీనికోసం వారి పేర్లు నమోదుకు అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రామసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇళ్ల స్థలాల కోసం తమ పేర్లు నమోదు చేసుకోవడానికి ఈ నెల 14 వరకు ప్రభుత్వం గడువు ఇచ్చిందని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేసి, పేర్లు నమోదు చేసుకొనేలా చూడాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల స్థలాల మంజూరుకు గ్రామం వారీగా ప్రణాళిక రూపొందించాలన్నారు. ఆయా గ్రామాల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్థలాలు, ఇంకా ఎంత కావాల్సిందీ తదితర వివరాలను సిద్ధం చేయాలని సూచించారు. మ్యుటేషన్లు, ఇతర రెవెన్యూ సంబంధిత ధరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజలకు కావాల్సిన సర్టిఫికెట్లను త్వరితగతిన మంజూరు చేయాలని సూచించారు. సివిల్ సప్లైస్ విభాగానికి సంబంధించి, రైస్ కార్డుల పెండింగ్ దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ ఆదేశించారు. నిర్ధారించిన అజెండా అంశాలపై తాజా సమాచారంతో అధికారులు తప్పనిసరిగా సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, గోనెసంచులు, జీపీఎస్‌తో కూడిన వాహనాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. రెండు రోజుల్లో బ్యాంకు గ్యారెంటీలు కూడా పూర్తి అవుతాయని తెలిపారు. బిజిలు రానిసోట మిల్లర్లతో మాట్లాడాలని సూచించారు. దళారులపై దృష్టిపెట్టి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మొత్తం 12 రెవెన్యూ అనుబంధ శాఖల అంశాలపై ప్రధానంగా చర్చించారు. 'హౌసింగ్ ఫర్ ఆల్, ఖాళీ స్థలాలు %ం% రెగ్యులరైజేషన్ స్కీమ్'తో పాటు, భూ బదిలీ, 22ఏ ఫైళ్ల (మీసేవ) పరిష్కారం, వెబ్‌ల్యాండ్ మ్యుటేషన్ల పురోగతిని, కులం సుమోటో వెరిఫికేషన్లను, కోర్టు కేసుల వివరాలు, అలాగే జీఎస్‌డబ్ల్యుఎస్ ఆన్‌లైన్ సేవలు, పీజీఆర్ఎస్ కు సంబంధిత అంశాలపై సమీక్షించారు. సివిల్ సప్లైస్ కార్పొరేషన్ విభాగం తరుపున ధాన్యం సేకరణ పురోగతిని సమీక్షించారు. సర్వే విభాగం ద్వారా చేపడుతున్న రీసర్వే, జాయింట్ ఎల్‌పీఎంలు మరియు పౌర సేవలపై కూడా చర్చ జరిగింది. చివరగా, వ్యవసాయ శాఖ పరిధిలో ఏపీ రైతు నమోదు స్థితిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇన్‌ఛార్జ్ డీఆర్‌ఓ మురళి మాట్లాడుతూ, బివిలోఓలకు సంబంధించిన అంశాలను వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు, జిల్లా సరఫరా అధికారి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్, సర్వే %ం% ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్, హౌసింగ్ డిపార్ట్‌మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, 27 మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

సీతంలో సి.ఎస్.ఇ విభాగం ఆధ్వర్యంలో

"వెబ్ టెక్నాలజీస్" పై ముగిసిన కార్యశాల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "సీనియర్స్ లెడ్ వర్క్ షాప్ ఆన్ వెబ్ టెక్నాలజీస్" అనే పేరుతో ప్రత్యేక ప్రత్యేక కార్యశాలను నవంబర్ 26 నుండి డిసెంబర్ 03 వరకు నిర్వహించారు. ఈ కార్యశాలలో హెచ్.టి.ఎం.ఎల్, సి.ఎస్.ఎస్, జావా స్క్రిప్ట్ వంటి కీలక వెబ్ టెక్నాలజీలు, టూల్స్‌పై ప్రాయోగిక శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు రెస్పాన్సివ్ వెబ్ అప్లికేషన్లు తయారుచేసే చేసే అభివృద్ధి చేయగలిగేలా మార్గనిర్దేశం చేశారు. సీనియర్ విద్యార్థులు ప్రణవ్ స్వరూప్, పూర్ణ చంద్రశేఖర్, వంశీ కృష్ణవైనర్లుగా వ్యవహరిస్తూ, కాన్సెప్ట్‌లు వివరించిన తర్వాత ప్రతి టాపిక్‌కు సంబంధించిన మినీ ప్రాజెక్టులను విద్యార్థులతో చేయించారు. ఈ అనుభవాన్ని ఉపయోగించుకుని జూనియర్లు తమపోర్ట్ ఫోలియోలనుమెరుగుపరుచుకోవాలని, హ్యాకథాన్‌లలో పాల్గొనాలని వెబ్/సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ఇంటర్న్‌షిప్స్, ప్లేస్‌మెంట్స్ కోసం సిద్ధమవ్వాలని సూచించారు.ఈ సందర్భంగా సీతం డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశి భూషణ్ రావు మాట్లాడుతూ, విద్యార్థులే ముందుండి నిర్వహించే ఇలాంటి టెక్నికల్ వర్క్‌షాప్‌లు సీతం క్యాంపస్‌లో ఉన్న ఇన్నోవేషన్ కల్చర్‌కు ప్రతీక ని అభిప్రాయ ప డ్డారు. సీనియర్లు జూనియర్లను మార్గనిర్దేశం చేయడం ద్వారా టెక్నికల్ నాలెడ్జ్‌తో పాటు లీడర్‌షిప్, కమ్యూనికేషన్, టీమ్‌వర్క్ వంటి నైపుణ్యాలు కూడా మెరుగుపడతాయని, ఇవే ఐటి రంగంలో విజయానికి కీలకమైనవన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి విద్యార్థి సమన్వయకర్తలను అభినందిస్తూ, జెటికామ్-బేస్డ్ ఎడ్యుకేషన్, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఈ కార్యశాలను రూపొందించినందుకు సిఎస్ఇ విభాగ అధ్యాపకులను అభినందించారు. నిరంతరం ప్రాజెక్ట్-బేస్డ్ లెర్నింగ్, టూల్ ప్రాక్టీస్ ద్వారా విద్యార్థులు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్స్‌లో మరియు నూతన టెక్నాలజీ సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే స్థాయికి చేరుకోవాలని పేర్కొన్నారు. కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ గోలాజు వేణు మాధవ రావు ఈ వెబ్ టెక్నాలజీస్ కార్యశాల ద్వారా విద్యార్థుల అకాడమిక్ ప్రాజెక్టులు, సర్టిఫికెట్ కోర్సులు మరియు ప్లేస్‌మెంట్ సంసిద్ధత మరింత బలపడుతుందన్నారు. భవిష్యత్తులో కూడా సీనియర్%--%జూనియర్ కలిసిపని చేసే విధంగా తాజా టెక్నాలజీలపై మరిన్ని ప్రోగ్రామ్‌లు నిర్వహించి, సీతం విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సన్నద్ధం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు

భవిత సేవలు భేష్... ఎంఈఓ చంద్రమౌళి

విశాలాంధ్ర-భోగాపురం: భవిత కేంద్రంలో అందిస్తున్న సేవలను పిల్లలు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని విద్యాశాఖ అధికారి చంద్రమౌళి సూచించారు. భోగాపురం ప్రాథమిక పాఠశాల వద్ద ఉన్న భవిత కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ పిల్లలకు ప్రభుత్వం అందజేసే సహాయక ఉపకరణాలు, రాయితీలు, భవిత కేంద్రాల్లో జరుగుతున్న శారీరక చికిత్సా కార్యక్రమాలు, ప్రత్యేక శిక్షణ సేవల గురించి విద్యాశాఖాధికారి చంద్రమౌళి వివరించారు. భవిత కేంద్రంలో ప్రత్యేక ఉపాధ్యాయులు ఏ. శివ, కె. రవణమ్మ అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శంకరాణి, ఉపాధ్యాయులు ఉషారాణి, జడ్పీహెచ్ పాఠశాల ప్రత్యేక విద్య బోధకులు ఉదయలక్ష్మి పాల్గొన్నారు.

సేంద్రీయ ఎరువుల వినియోగమే పంటకమేలు

వ్యవసాయ అధికారి సూర్యప్రకాష్



విశాలాంధ్ర-బాడంగి: సేంద్రియ ఎరువుల వినియోగమే పంటల సాగుకు మేలు చేస్తుందని వ్యవసాయ అధికారి సూర్యప్రకాష్ అన్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం బొత్సవలస రైతు సేవా కేంద్రంలో రైతులతో వర్క్ షాప్(కార్యశాల) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు అవలంబిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చునని అన్నారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి భూమిని సారవంతం చేసుకోవాలని కోరారు.,రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షుడు బి. రవి బాబు, మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ్ ,వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కర రావు, మాజీ సిస్ ఛైర్మన్ ఎల్ సత్యం ,సర్పంచ్ పైలా మేరమ్మ, స్థానిక ఎంపిటిసి యజ్జల లక్ష్మి ,గ్రామ పెద్దలు,రైతులు వ్యవసాయ సహాయకులు కె ఆశా జ్యోతి,సచివాలయ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాపర్టీ & వాటర్ ట్యాక్స్ పై కమిషనర్ రివ్యూ సమావేశం



విశాలాంధ్ర-రాజాం: రాజాం పురపాలక సంఘంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ సెక్రటరీలతో కమిషనర్ ప్రాపర్టీ ట్యాక్స్ మరియు వాటర్ ట్యాక్స్‌పై రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి సచివాలయ సెక్రటరీ తప్పనిసరిగా తమ పరిధిలోని పెండింగ్ ట్యాక్స్‌లను అత్యవసరంగా వసూలు చేయాలని ఆదేశించారు. అలాగే వాటర్ ట్యాక్స్ బకాయిలు అధికంగా ఉన్న కులాయిలకు డిమ్మీ వేయడంపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో ట్యాక్స్ చెల్లింపు పట్ల అవగాహన పెంచుతూ, వసూళ్లను వేగవంతం చేయాలని కమిషనర్ సూచించారు.ఈ సమావేశంలో కమిషనర్ తో పాటు మేనేజర్, ఏఈ, ఆర్‌ఓ-1, ఆర్‌ఓ-2 సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మన మధ్య ప్రతిభావంతులు

విశాలాంధ్ర-విజయనగరం, కంటోన్మెంట్: ప్రపంచ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు సమావేశ మందిరములో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం జరుపుకుంటామన్నారు. ఈ సందర్భంగా జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 15100 ద్వారా న్యాయ సహాయాన్ని ఉచితంగా పొందవచ్చునని తెలియజేశారు. ఈ దినాన్ని పురస్కరించుకొని జిల్లా కోర్టు ఆవరణలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ మెగా వైద్య శిబిరంలో శంకర్ ఐ ఫౌండేషన్, వి డెంటల్ కేర్, మణిపాల్ హాస్పిటల్, సంయుక్తంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరంలో 148 మంది రక్త పరీక్షలు, 126 మంది కంటి పరీక్షలు, 92 మంది దంత పరీక్షలు చేయించుకున్నారు.

రన్నింగ్ ట్రైన్లలో దొంగతనం చేస్తున్న

వ్యక్తిని పట్టుకున్న జి ఆర్ పి పోలీసులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం రైల్వే స్టేషన్ ప్లాటుఫారం లో రన్నింగ్ ట్రైన్ లో ప్రయాణికుల వద్ద నుండి మొబైల్ ఫోన్లను దొంగతనం చేస్తున్న విజయనగరం గుడారుల వీధికి చెందిన పులిపేకుర్తి వంశీ ని జి ఆర్ పి, ఆర్ పి ఎఫ్ పోలీసులు అరెస్టు చేసినట్లు. విజయనగరం జి ఆర్ పి ఎస్ ఐ బి.బాలాజీ రావు తెలిపారు.వివిధ ట్రైన్స్, ప్లాటారాల వద్దప్రయాణ నిరంతరంగా నుండి దొంగతనం చేసిన సుమారు రెండు లక్షల రూపాయల విలువగల 8 మొబైల్ ఫోన్ల ను వశపరచుకున్ సీజ్ చేసి అతడిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తము రైల్వే కోర్టులో ప్రవేశపెట్టామన్నారు. ముద్దాయి వంశీ 2021 లో దెంకాడ పోలీస్ స్టేషన్ పరిధిలో , గతంలో విజయ పోలీస్ స్టేషన్లో దొంగతనం కేసులో అరెస్ట్ అయినట్లుతెలిపారు. ఈయన చెడు వ్యసనాలకు బానిసై ఇటువంటి నేరాలు చేస్తున్నాడన్నారు. జి ఆర్ పి పోలీస్ స్టేషన్ పరిధిలో 24 గంటలు సిబ్బంది నేరాలు జరగకుండా అదుపు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. నిరంతరం జి ఆర్ పి, ఆర్ పి ఎఫ్ పోలీసుల సంయుక్తంగా కట్టుదిట్టమైన నేర నియంత్రణ చర్యలు చేపడుతున్నామన్నారు.

ప్రజా సంకల్పవేదిక జిల్లా కమిటీ

ఆధ్వర్యంలో దివ్యాంగులను సత్కరించిన

జిల్లా అధ్యక్షురాలు గోనా మానస..

విశాలాంధ్ర-బొబ్బిలి: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా విజయనగరం జిల్లా ప్రజా సంకల్పవేదిక మానవహక్కుల విభాగం అధ్యక్షురాలు గోనా మానస మరియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలువురు దివ్యాంగులను సత్కరించారు. ఈ సందర్భంగా గోనా మానస మాట్లాడుతూ, వైకల్యం అనేది శరీరానికి కేవలం తప్ప మనసుకి కాదని ఎందరో దివ్యాంగులు నిరూపించారని తెలిపారు. అందుకు నిదర్శనం చీమల రాంబాబు అని, వారు ఎందరికో ఆదర్శమని, తమ తోటి దివ్యాంగులకు ఆయన ఎప్పుడూ తోడుగా ఉంటూ, వారి కష్టసుఖాల్లో అండగా నిలబడుతున్నారని అభినందించారు. సాధారణ పౌరులకు సైతం ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రజా సంకల్పవేదిక విజయనగరం జిల్లా దివ్యాంగుల విభాగానికి చీమల రాంబాబు ని అధ్యక్షుడుగా నియమించి, తమ జిల్లా అధ్యక్షులు మదిరే రంగనాయి రెడ్డి అంగీకరించినట్టు తెలిపారు. దివ్యాంగుల ప్రతినిధి చీమల రాంబాబు మరియు వారి సహచరులు ప్రజా సంకల్పవేదిక జాతీయ అధ్యక్షులు మదిరే రంగసాయి రెడ్డి కి, విజయనగరం జిల్లా మానవహక్కుల కమిటీ అధ్యక్షురాలు గోనా మానస కి, జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-బాడంగి: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని స్థానిక భవిత కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎంఈఓ లక్ష్మణదొర మాట్లాడుతూ సమాజంలోని దివ్యాంగుల హక్కులు,గౌరవాన్ని ప్రోత్సహించడం, వారి సంక్షేమంపై అవగాహన పెంచడం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. హెచ్.ఎం సత్యనారాయణ మాట్లాడుతూ శారీరక వైకల్యం ఉన్నప్పటికీ, వారి ఆలోచనలు, సామర్థ్యాలు, ప్రతిభ అపారమైనవని, వారిని సమాజంలో భాగం చేయాలని ఈరోజు గుర్తుచేస్తుందని అన్నారు. అంగవైకల్యం శరీరానికి మాత్రమే, ఆలోచనకు కాదు" అనే నినాదం వారి ఆత్మవిశ్వాసానికి, సంకల్పానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.ప్రత్యేక ఉపాధ్యాయులు ఈశ్వరరావు మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల సానుభూతి కాకుండా, వారికి సమాన అవకాశాలు, గౌరవప్రదమైన జీవనం కల్పించడం మనందరి సామాజిక బాధ్యతని అన్నారు. వీరికి సమగ్ర శిక్ష ద్వారా రవాణా,స్టైఫండ్,ఎస్కార్ట్ అలవెన్స్, స్కాలర్షిప్,ఫిజియోథెరపీ వంటి సౌకర్యాలతో పాటు పదో తరగతి అనంతరం 10 మార్కులు పాస్,దివ్యాంగుల పెన్షన్ లభిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీ సత్యనారాయణ,సరిత ఉపాధ్యాయులు రమేష్,శ్రీనివాసరావు, శంకర్,రామకృష్ణ పాల్గొన్నారు.